

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం | 12 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 4


## మేళ్ళచెర్వు శివరాత్రి జాతరకు మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం



**హుజూర్‌నగర్,ఫిబ్రవరి11,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్ళచెర్వు మండల కేంద్రంలో ఉన్న శ్రీ స్వయంబు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 18నుండి 23వరకు నిర్వహించనున్న శివరాత్రి జాతర ఉత్సవాలకు హజర్ కావాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆద్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిలకు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు. దక్షిణకాశీగా పేరుపొందిన మేళ్ళచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రతిసంవత్సరం శివరాత్రి పండుగ సందర్భంగా ఉత్సవమూర్తుల కల్యాణం రాష్ట్ర స్థాయి ఎద్దులపందాలు, సాంస్కృతిక నృత్యాలు నిర్వహిస్తున్నందున తప్పక హజర్‌కావాలని కోరారు. మేళ్ళచెర్వు శివాలయం ఉత్సవాల నిర్వహణకు రూ. 50లక్షలు మంజూరు చేయించిన మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఉత్సవకమిటీ నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బసవయ్య, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి బాల భాస్కర్‌రావు

**భువనగిరి, ఫిబ్రవరి 11(మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్యక్షులు వి బాల భాస్కర్‌రావు మరియు సంస్థ కార్యదర్శి కె దశరథ రామయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13సివిల్ కేసులు, 8868క్రిమినల్ కేసులను, యూనియన్ బ్యాంక్ మరియు ఎస్‌బిఐ బ్యాంకులకు చెందిన రుణ గ్రహీతలకు సంబంధించిన 9 ప్రీ-లిటిగేషన్ కేసులను మొత్తం 8890కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె మారుతీదేవి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ, డి నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కవిత, స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, భువనగిరి ఏసిపి వెంకట్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి కేశవరెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, ఎస్‌బిఐ యూనియన్ బ్యాంకు మేనేజర్లు, లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టుసిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు గ్రౌండ్ ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా ఎస్పీ అపూర్వరావు



**నల్లగొండ, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర నియామక మండలి బోర్డ్ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్/యస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన 4790 అభ్యర్థులకు ఈ నెల 15 వ తేది నుండి దేహదారుఢ్య పరీక్ష నిర్వహించుటకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం ను జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు సందర్శించి అభ్యర్థులకు కావలసిన వసతుల పైన పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా యస్.పి గారు మాట్లాడుతూ దేహదారుఢ్య పరీక్షలను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నమనీ, ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహించే దేహదారుఢ్య పరీక్షను రేడియో వేవ్, సెన్సార్ పద్ధతుల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా గ్రౌండ్ మొత్తం సి. సి కెమెరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పస్తామంటూ మాయ మాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించే మైదానంలో సాంకేతిక, ఇతర సౌకర్యాలకు గురించి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నరసింహ రెడ్డి,ట్రాఫిక్ సిఐ శ్రీను, ఆర్. ఐ లు హరిబాబు, శ్రీను,సంతోష్ ,యస్. ఐ రాజశేఖర్ రెడ్డి,టెక్నికల్ టీం సభ్యులు, పాల్గొన్నారు.

### రాజవరం మేజర్ బ్రిడ్జి వెడల్పు పనుల్లో

## నిర్లక్ష్యానికి చిన్నారి బలి....









**హాలియా, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) :** హాలియా టు సాగర్ రోడ్డు పంగవానికుంట గ్రామ పంచా యతీ నందు రాజవరం మేజర్ బ్రిడ్జి వెడల్పు చేయటం జరిగింది గతంలో ఉన్న బ్రిడ్జికి కుడి ఎడమవైపులా దిగడానికి ఎక్కడానికి మెట్లుండేవి తర్వాత రోడ్డు హెల్పుపనుల భాగంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇప్పుడు కట్టిన బ్రిడ్జికి కుడి ఎడమవైపు ఎటువంటి మెట్లు పోయకపోగా సైడ్ ట్రైను కాలువ దారి కాడ నిర్లక్ష్యం వహించినందుకు ఒక పసిపాప కీర్తన (9) చనిపోయింది పాప వివరాలు పగవానికుంట గ్రామానికి సంబంధించిన ఇరిగి దిండ్ల కీర్తన 9 సంవత్సరాలు పగవానుకుంట ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతుంది తండ్రి ఇరగదినుల సైదులు తల్లి రేణుక కూతురు కీర్తన 9 సంవత్సరాలు నరేష్ ఆరు సంవత్సరాలు రెండవ తరగతి చదువుతున్నారు

## చిట్యాల పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్‌పి




**చిట్యాల, ఫిబ్రవరి 11(మనంన్యూస్) :** శనివారం నాడు చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు గురించి యస్.ఐ ని అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరిత గతిన పూర్తిచేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. హైవే వెంట ఎక్కువగా రోడ్ ప్రమాదాలు జరగే స్పాట్ లను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పగలు రాత్రి గట్టి పెట్రొలింగ్ నిర్వహించాలని, సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వహులకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. హైవే వెంట అక్రమ గంజాయి రవాణా జరగకుండా అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పగలు రాత్రి గట్టి పెట్రొలింగ్, బీట్లు నిర్వహించాలని బ్లూకోర్ట్స్, పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకొవాలన్నారు. స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా సిబ్బంది పనిచేయాలన్నారు. అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుంది అన్నారు. ఈ సమావేశంలో నల్లగొండ డి.యస్.పి నరసింహ రెడ్డి,చిట్యాల సి.ఐ శివ రామ్ రెడ్డి, శాలిగౌరరం సిఐ రాఘవ రావు, యస్.ఐ ధర్మ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## సమాచార హక్కు వికాస సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : సమాచారం హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ను శనివారం జెడ్పి కార్యాలయంలో జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్రెడ్డి, సంస్థ వ్యవస్థాపకులు ఎర్రమాద కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వ సమాచారం అందజేయడమే లక్ష్యంగా ఈ సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర గౌరవ సలహాదారుడు కోటగిరి దైవ దినం మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు పథకాలు ప్రజలకు తెలియజేయడమే కాకుండా సమాజ సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి సైదులు గౌడ్, రాష్ట్ర నాయకులు గండ మల్ల జయంత్, బోగరి రామకృష్ణ ,సాంబయ్యాచారి, చంద్రారెడ్డి, చిత్రం శ్రీనివాస్, పోలగోని సైదులు, కిరణ్ కుమార్, రామలింగయ్య, ప్రకాష్ ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమాన : ట్రాఫిక్ సిఐ శంకర్గౌడ్

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11(మనం న్యూస్): మద్యం సేవించి వాహనం నడుపుతూ గత కొంతకాలంగా యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వ్యక్తులకు లోక్ అదాలత్లో భాగంగా వారం రోజుల్లో 262మందికి ఆలేరు జుఎఫ్సిఎం కోర్టు జరిమానాలు విధించడం జరిగింది. 262మందికి 2వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా మొత్తం రూ.5,24,000వచ్చినట్లు తెలిపారు. టూవీలర్ వాహనాలు 122, త్రీవీలర్ వాహనాలు 7, ఫోర్వీలర్ వాహనాలు 133ఉన్నాయని తెలిపారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినపుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక అండ్ డ్రైవ్ వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు.




## మృతుని కుటుంబానికి బీర్ల ఆర్థికసాయం

ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 11(మనం న్యూస్): ఆత్మకూర్(ఎం) పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద హమాలీ కూలీ కసరబోయిన శివ మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, టిపిసిసి ప్రధానకార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సహకారంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాశం వినోద వెంకట్రెడ్డి, నోముల వెంకట్రెడ్డి, లోడి నాగమణి, కోరె మల్లేశం, ఎడ్డ వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీను, లోడి పెంటయ్య, సత్తయ్య, ప్రభాకర్, కిరణ్, మల్లేశం, కుమార్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.



## బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

వలిగొండ, ఫిబ్రవరి 11(మనం న్యూస్): వలిగొండ నుండి సుంకిశాల వెళ్లె బీటి రోడ్డు రహదారికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి ఒక కోటి 23లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని వలిగొండ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## పైళ్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ ఫిల్టర్ మెమొరీ పంపిణీ

వలిగొండ, ఫిబ్రవరి 11(మనం న్యూస్): మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో సుజలదాత భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్రెడ్డి సహకారంతో 40వేల రూపాయల వాటర్ ఫిల్టర్ మెమొరీ శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, సింగిల్విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ యారా శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, బుంగమట్ల సుధాకర్, గ్రంధాలయ వైస్చైర్మన్ పల్లెర్ల రామచంద్రం, కొక్కల బీరప్ప, భరణి, నరసింహ పాల్గొన్నారు.



## యాదగిరి వాసుడికి ఘనంగా నిత్యారాధనలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11(మనం న్యూస్): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతంతో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవంతో ముగిశాయి. గర్భాలయంలోని మూలమూర్తులను ప్రతిష్ట అలంకార మూర్తులను అర్చక స్వాములు వేదమంత్ర పఠనాలు మంగళ వాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి అమ్మవారి సహస్రనాయ పఠణాలతో తులసీ దళాలు సమర్పించారు. అష్టభుజి ప్రాకారమండపంలో విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన నారసింహహోమం, నిత్య తిరుకల్యాణ పర్వాలు ఆగమశాస్త్ర రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన, అష్టోత్తర పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన రామలింగేశ్వరుని ముఖమండపంలో స్పటిక రామలింగేశ్వరునికి శైవాగమ పద్దతిలో పూజలు కొనసాగాయి. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు, సాయంత్రం స్వామివారి జోడు సేవోత్సవమును కన్నుల పండువగా నిర్వహించారు. అనుబంధ పాత లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్దతిలో కొనసాగాయి. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.





**స్వామివారి నిత్యారాబడి...**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వివిధ శాఖల నుండి రూ.29,68,706ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## బస్టాండ్ను యధావిధిగా కొనసాగించాలని ఉద్యమిద్దాం : అఖిలపక్ష నాయకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11(మనం న్యూస్): యాదగిరిగుట్టలో శనివారం సిపిఐ కార్యాలయం వద్ద పట్టణంలోని బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని, పాత హైస్కూలు స్థలంలో భక్తుల వసతి గదులు వెయ్యి నిర్మాణం చేయాలనే అంశాలపై అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు పేరబోయిన పెంటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ ఆధారంగా వందలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో దేవాలయ మాజీ ధర్మకర్త గౌలికార్ అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కల్లెం కృష్ణ, సింగిల్విండో వైస్చైర్మన్ కాటాబత్తిని ఆంజనేయులు, ఎమ్మార్పీస్ జాతీయ ఉపాధ్యక్షులు మంద శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేశం, దండబోయిన అనిల్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం చంద్రం, గుండ్లపల్లి శ్రీరాం, హమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ నాయకులు మిరియాల కృష్ణ, జేపీసీ నాయకులు బండి అనీల్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారపు భిక్షపతి, బట్టు సతీష్రాజ్, గుండ్ల నరేష్, సిపిఐ నాయకులు పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య, బీసి సంఘం నాయకులు బొజ్జ సాంబేష్, ఆటో యూనియన్ నాయకులు మొగులయ్య, దేవేందర్, మన్సూర్పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్, కంబాల వెంకటేష్ పాల్గొన్నారు.




## మహాశివరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన లక్ష్మారెడ్డి

వలిగొండ, ఫిబ్రవరి 11(మనం న్యూస్): మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం శివాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి రూ.1,00,116 విరాళంగా కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. అదేవిధంగా ఉత్సవాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం కమిటీ చైర్మన్ జంగం శంకరయ్య, వైస్చైర్మన్ కొండం అశ్విన్గౌడ్, ఉత్సవ ఆహ్వాన ప్రతికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్యాదవ్, ఉపసర్పంచ్ సురేష్, సిరికొండ జహంగీర్, ఎండీ హైమద్, కందుల శ్రీను, డి మల్లయ్య, డి రవిశంకర్గౌడ్, నవీన్, పోషయ్య, ఉప్పలయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

హుజూర్నగర్,ఫిబ్రవరి11,మనంన్యూస్: ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బాధిత మహిళకు ఓ నెగిటివ్ రక్తం అత్యవసరం కాగా శనివారం డిఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావుకి తెలుపగా తక్షణమే స్పందించి డోనర్ మునగాల మండలంకు చెందిన జానీతో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఒ నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు జానీని అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు.



# కేసుల రాజీ వల్ల స్నేహపూర్వక వాతావరణం

## – సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్



**హుజూర్‌నగర్,ఫిబ్రవరి11,మనంన్యూస్:** కక్షిదారులు తమ కేసులను లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా వారి మధ్య ఉన్న శతృత్వ భావం తొలగిపోయి స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సాకేత్ మిత్ర అన్నారు. స్థానిక కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ .... సివిల్ వివాదాలు, కుటుంబ వివాదాలు మూలంగా క్షణికావేశంలో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడడం ద్వారా చాలా మంది కేసుల్లో ఇరుకుంటున్నారన్నారు. లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకున్న కేసుల్లో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షిదారులకు అందజేస్తామన్నారు. రాజీ మార్గం ద్వారా సమయము, డబ్బు ఆదా అవుతుందని లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డుపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. ఈ లోక్ ఆదాలత్‌లో 39క్రిమినల్ కేసులు, 17సివిల్ కేసులు, 1298 డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులు రాజీ అయినాయి. జరిమానాల ద్వారా రూ. 10లక్షల 50వేల రూపాయలు బ్యాంక్‌లకు చెల్లించగా, కక్షిదారుల ద్వారా రూ. 4లక్షల 47వేల రూపాయలు రాగా వాటిని ప్రభుత్వ ఖజానాకు పంపనైనది. ఈ కార్యక్రమంలో లోక్ ఆదాలత్ సభ్యులు నాగార్జున, సురేష్, నారాయణరెడ్డి, మహేష్, న్యాయవాదులు శ్రీనివాస్‌రావు, రవికుమార్, కృష్ణయ్య, అంజయ్య, వెంకటేశ్వర్లు, రాఘవరావు, యాదగిరి, వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్‌టీసీ జిల్లా మహిళ అధ్యక్షురాలిగా మర్రి యశోధ



**హుజూర్‌నగర్,ఫిబ్రవరి11,మనంన్యూస్:** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మర్రి యశోధరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి యశోధ మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వైఎస్ఆర్‌టీపీ బలోపేతం చేస్తానని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. తన నియామకానికి సహకరించిన వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర జిల్లా ముఖ్యనాయకులకు నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోదుగు సోమిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ



**తిరుమలగిరి, ఫిబ్రవరి11(మనం న్యూస్):** మున్సిపాలిటి కేంద్రంలోని మోదుగు సోమిరెడ్డి ఇటీవల మృతి చెందారు. శనివారం మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్ సోమిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగయ్య, బర్ల వెంకన్న, కొమ్మినేని ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాల ద్వారానే గురవయ్య ఆశయాలు సాదిద్దాం



**పెన్‌పహాడ్, ఫిబ్రవరి11(మనం న్యూస్:** మాజీ సీపీఎం ఉమ్మడి తుంగతుర్తి సూర్యాపేట డివిజన్ కార్యదర్శి దనీయాకుల గురవయ్య 24వర్ధంతి నాగులపాటి అన్నారం గ్రామంలో జరిగింది. గురువయ్య చిత్రపటానికి లక్ష్మమ్మ పూల దండతో శ్రద్ధాంజలి ఘటించింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో కాంగ్రెస్ హంతక మూట అతి కిరాతకంగా దారి కాసి హత్య చేశారని ఆవేధన వ్యక్తం చేశారు. గురవయ్య చిన్న తనం నుండి దొరల భూస్వామ్యలకు వ్యతిరేకంగా పోరాడి కూలీ, నాలి జనాన్ని కూడగొట్టి ఉద్యమాల నిర్మించి పేదలకు భూములు పంచినాడని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రసపంగి కృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యం, వెంకన్న, ధానియాకుల శ్రీను, సైదులు, వెంకన్న, సతీష్, బిక్షం, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవారిని ఆదుకునేందుకు ముందుంటాం



**నల్గొండ, పిబ్రవరి 11(మనం న్యూస్) :** పేదవారిని ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందు వుంటామని సఫ బైతుల్ మాల్ అధ్యక్షులు మౌలానా హామీదుద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని ఆ సంస్థ కార్యాలయంలో పట్టణంలోని 29 మంది పేదలకు ఒక నెలకు సరిపడా నిత్యావసరం వస్తువులను అయన పంపిణి చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో అబ్దుల్ ఖయ్యుమ్ పాల్గొన్నారు.

# ఆలయాభివృద్ధికీ అందరూ సహకరించాలి: ఛైర్మన్ యాదయ్య

## ......దాతల సహకారంతో పునర్నిర్మాణ పనులు ప్రారంభం



**చింతపల్లి ఫిబ్రవరి 11(మనం న్యూస్):** ఆలయాభివృద్ధికీ ప్రతి ఒక్కరూ సహకరించాలని దేవస్థాన పాలక మండలి చైర్మన్ కాశగోని యాదయ్య అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గొడుకొండ్ల గ్రామంలోని శ్రీవేణుగోపాల స్వామి వారి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి దాతలు స్వచ్ఛందగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ రూ.10 లక్షల నిధులు ఆలయం చుట్టూ సీసీ రహదారి కోసం మంజూరు చేశారన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి దంపతులు రూ.50000 వేలు, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాదేపల్లి శ్రీదేవి నిరంజన్ గౌడ్ మూడు గర్భలాయంలో టైల్స్‌కు విరాళం, డాక్టర్ పొట్టభత్తుల విజయ్ కుమార్(ఎంబీబీఎస్), రూ.25000, కాసోజు బ్రహ్మాచారి(పోలేపల్లిరాంనగర్) సర్పంచ్ రూ.21116,తమ్మడగోని అలివేలు(డాక్టర్) తండ్రి హన్మంతు రూ.20116, మానిక ట్రేడర్స్ యాజమాని పూల యాదయ్య రూ.15000, బొజ్జ నర్సిరెడ్డి(మాజీ ఛైర్మన్), గొడుకొండ్ల, మంజునాథ్(ఉడిపీ హోటల్ వీ.టి.నగర్) యాజమాని రూ.5000, విరళాలలు అందించారు. దేవాలయం 800 వందల సంవత్సరాల క్రితం నిర్మించారని పుర ప్రముఖులు తెలిపారు. ఆలయం పునర్నిర్మాణ పనులు ఛైర్మన్, ధర్మకర్తల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చుకులు బ్రహ్మశ్రీ వైద్యుల ప్రవీణ్ శర్మ, ధర్మకర్తలు ఆకుతోట నరసింహ, వార్డు సభ్యులు సిద్ధగోని రాజు, తమ్మడగోని హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు బాదేపల్లి నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# రుణాల మాఫీ చేయడాన్ని ప్రభుత్వం విస్మరిస్తోంది...

## --టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్.

**మర్రిగూడ ఫిబ్రవరి11 (మనం న్యూస్):** రైతులకు పంట రుణాలను మాఫీ చేయడాని ప్రభుత్వం విస్మరిస్తుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగొడు నియోజక వర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శనివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను సంవత్సరంలో ఏక కాలంలో లక్ష రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేస్తానని సీఎం కెసిఆర్ చెప్పి నాలుగు సంవత్సరాలు దాటిన రుణ మాఫీ చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. దీంతో రైతుల ఖాతాలను ఏగవేత దారుల జాబితాలో చేర్చిందని ఆరోపించారు. ప్రస్తుత బడ్జెట్ లో కూడా రైతుల పంట రుణాల మాఫీకి సరైన నిధులు కేటాయింపు చేయలేదని అన్నారు. సుమారు 18వేల కోట్ల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ కి అవసరం కాగా కేవలం రూ.6385 కోట్ల రూపాయలు మాత్రమే బడ్జెట్ లో పెట్టారని విమర్శించారు. సరిపడ నిధులు కేటాయించి రైతుల రుణమాఫీ నిధులు వెంటనే విడుదల చేసి పంట రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు కరెంటు కోతలు ఎక్కువ అయ్యాయని 24 గంటలు విద్యుత్ రైతులకు ఉచితంగా ఇస్తున్నామని ప్రభుత్వం కోతలు కొస్తున్నదని అన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు దోమల వెంకటయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పగడాల లింగయ్య, మండల కార్యదర్శి పుప్పాల యాదయ్య, చిన్న, మల్లేష్, అంజయ్య తదితులున్నారు.

# అంగన్వాడీ భవనాలకు నిధులు మంజూరు చేయాలి: జడ్పీటీసీ సభ్యురాలు ప్రవీణ వెంకట్ రెడ్డి



**చింతపల్లి ఫిబ్రవరి 11(మనం న్యూస్):** అంగన్వాడీ భవన నిర్మాణాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డిఅన్నారు. నల్గొండ జిల్లా పరిషత్ కార్యలయంలో ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్యసమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పాల్గొని మాట్లాడారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకోని తాగునీటి సమస్య తలేత్తుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చింతపల్లి మండలంలోని నెల్వలపల్లి గ్రామంలోనియూపీఎస్(ప్రాధమిక పాఠశాల)లో పూర్తి స్థాయిలో ఆధ్యాపకులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్నీ గ్రావాల్లో విద్యుత్తు కోతలను నివారించుటకు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.